-శోభయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు -అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

నగరంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు అంజన్న ఆలయాలకు బారులు తీరి పూజలు చేశారు. సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామివారి ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణాలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జయంతి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతమంతా "జై శ్రీరామ్" నామస్మరణతో మార్మోగింది. కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.అలాగే గౌలిగుడ రామమందిరం నుంచి తాడ్‌బండ్ వరకు శోభాయాత్ర ఉత్సాహంగా కొనసాగింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. సుల్తాన్ బజార్, కాచిగూడ, వైఎంసీఏ చౌరస్తా, నారాయణగూడ, చిక్కడ్‌పల్లి, అశోక్‌నగర్, బన్సీలాల్‌పేట్, ప్యారడైజ్ మీదుగా తాడ్‌బండ్ చేరుకుంది. శోభయాత్ర సందర్భంగా మల్కాజ్‌గిరి, హైదరాబాద్ కమిషనరేట్‌లో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఎ3 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు.

శోభాయాత్ర సందర్భంగా ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో భారీగా పోలీసుబలగాల మోహరింపు

ఉప్పల్ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్‌లకు పటిష్ట బందోబస్తు

-5న ఐపిఎల్ మ్యాచ్‌లు -ఆన్‌లైన్‌లో టిక్కెట్ల విక్రయాలు

ఉప్పల్ స్టేడియంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న డిసిపి సురేష్, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 5వ తేది నుంచి మే 22 వరకు ఐపిఎల్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. మ్యాచ్‌ల సందర్భంగా స్టేడియంలో భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ఉప్పల్ డిసిపి సురేష్, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, పలువురు ఐపిఎల్ నిర్వహకులు వివరాలు వెల్లడించారు. ఐపిఎల్ మ్యాచ్‌ల సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో ఈనెల 5 నుంచి మే 22 వరకు మ్యాచ్‌లు ఎనిమిది మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్టేడియంలో సుమారు 39వేల మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మ్యాచ్‌ల సందర్భంగా స్టేడియంలో సుమారు 2వేల మంది పోలీస్ సిబ్బందిని నియమించామని, ఇందులో లా అండ్ ఆర్డర్ (750), ట్రాఫిక్ (300), సెక్యూరిటీ వింగ్, ఫోర్స్ (10 ప్లాటూన్లు), మోంటెడ్ పోలీస్ (20), వజ్ర వాహనాలు (10) మరియు ఇతర విభాగాలు ఉన్నట్లు తెలిపారు. స్టేడియం లోపల మరియు వెలుపల మొత్తం 430 సిసి కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంటుందని, వీటిని పర్యవేక్షించడానికి జాయింట్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినపట్లు వారు తెలిపారు. బాంబు డిస్పోజల్ టీమ్స్ మరియు స్నిఫర్ డాగ్స్ ద్వారా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి గేటు వద్ద మొబైల్ టెక్నీషియన్లు ప్రేక్షకుల ఫోన్లను తనిఖీ చేస్తారని,. గేట్ నెం.1 ఇది కేవలం ఆటగాళ్లకు మాత్రమే కేటాయించబడింది. ఇందులో ఇతరులకు ప్రవేశం లేదని తెలిపారు. స్టేడియంలోకి అనుమతించని నిషేధిత వస్తువులు: స్టేడియం లోపలికి కింది వస్తువులను తీసుకురావడం నిషేధించబడిందని ఉప్పల్ డిసిపి సురేష్ తెలిపారు. ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన లోహ ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు, పర్ఫ్యూమ్స్, బ్యాగులు, కీ చైన్లు, మండే స్వభావగల వస్తువులు, పెంపుడు జంతువులు, లేజర్ పాయింటర్లు మరియు బయటి ఆహార పదార్థాలు అనుమతి లేదని తెలిపారు.ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడానికి ప్రత్యేక షీ టీమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం 5 అంబులెన్స్‌లు, అగ్నిప్రమాదాల నివారణకు 4 ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. ఏప్రిల్ 13నుండి జరిగే మ్యాచ్‌లకు డిజిటల్ టికెటింగ్ విధానం అమలు చేయబడుతుందని డిసిపి తెలిపారు.

ట్రాఫిక్ దారి మళ్లింపు :

స్టేడియంలో మ్యాచ్ జరిగే రోజుల్లో ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఏప్రిల్ 5న మధ్యాహ్నం 12 నుండి రాత్రి 12వరకు నాగోల్ నుండి హబ్సిగూడ, బోడుప్పల్ నుండి అంబర్‌పేట్ మార్గాల్లో రద్దీ ఉంటుందని ఈ సమయంలో వాహనాల మళ్లింపు చేస్తామని తెలిపారు. లారీలు, ట్రక్కులు, టిప్పర్లు, ప్రైవేట్ బస్సులు వంటి భారీ వాహనాలకు ఉప్పల్ వైపు ప్రవేశం లేదని తెలిపారు. ఘటకేసర్ నుండి ఉప్పల్ వైపు వచ్చే భారీ వాహనాలను మెహఫిల్ హోటల్ వద్ద నాగోల్ ఎల్బీ నగర్ వైపు మళ్లిస్తారని తెలిపారు. ఎల్బీ నగర్ నుండి వచ్చే వాహనాలను నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద మళ్లిస్తారని,హబ్సిగూడ మరియు రామంతాపూర్ వైపు నుండి వచ్చే వాహనాలను నాచారం, చెర్లపల్లి వైపు మళ్లిస్తారని తెలిపారు. వరంగల్ వైపు వెళ్లే వారు ఓఆర్ఆర్ మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు. మ్యాచ్ చూసేందుకు వచ్చే వారికి ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

-కల్తీ వ్యాపారం చేస్తే అది సమాజంపై దాడే -నెలరోజుల్లో 92 కేసులు..62టన్నుల కల్తీ ఆహారం స్వాధీనం -ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు సిపి సజ్జనార్ హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న సిపి సజ్జనార్

హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

నగరంలో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, స్వలాభం కోసం కల్తీకి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ సజ్జనర్ హెచ్చరించారు. కల్తీ అనేది కేవలం వ్యాపారం కాదని, అది సమాజంపై జరుగుతున్న దాడి అని ఆయన అన్నారు. గురువారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి మాంసం, పాలు, బేకరీ ఉత్పత్తులు, అల్లం వెల్లుల్లి పేస్ట్, టీ పొడి తదితర విభాగాలకు చెందిన సుమారు 200 మంది వ్యాపార ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, గత నెల రోజుల వ్యవధిలోనే నగరవ్యాప్తంగా 92 కేసులు నమోదు చేసి, సుమారు 62 టన్నుల కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని, ఈ అక్రమాలకు పాల్పడుతున్న 98 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యాపారులు వ్యవహరించాలని హితవు పలికారు. కల్తీ రహిత తెలంగాణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఖ్యాతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి వ్యాపారిపై ఉందని అన్నారు. ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలపాలని కోరారు. నిజాయితీగా వ్యాపారం నిర్వహించే వారికి పోలీసు శాఖ, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆరోగ్యవంతమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వ్యాపార ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను సీపీ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.పోలీసుల చొరవను వ్యాపారులు అభినందిస్తూ,కల్తీని అరికట్టడంలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ గైక్వా డ్ వైభవ్ రఘునాథ్, అదనపు డీసీపీ ఏ. శ్రీనివా సరావు, వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ ఆశయాలు కొనసాగించాలి

జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని

పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, డిఆర్‌వో వెంకటాచారి, జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఆశన్న తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయ సాధనకు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. గురువారం పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి , డిఆర్‌వో ఈ వెంకటాచారి, జాతీయ బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ లతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కదిరవన్ పలని మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సమాజ హితం స్వయం పాలనకై వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మరుగునపడ్డ యోధులు, కళాకారులు, మేధావుల సేవలను గుర్తించి గౌరవప్రదంగా జయంతులు, వర్ధంతులు అధికారికంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.1650 సంవత్సరంలో ప్రస్తుత జనగామ ప్రాంతంలో జన్మించిన పాపన్న గౌడ్, సాధారణ నేపథ్యం నుంచి ఎదిగి, గోల్కొండ పాలకుల అన్యాయపు విధానాలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రజలను ఏకం చేసి, చైతన్య పరిచి విరోచిత పోరాటాల ద్వారా భువనగిరి కోట సహా అనేక ప్రాంతాలను స్వాధీనం చేసుకొని స్వయం పాలన స్థాపించారని వివరించారు. ఆయన పోరాటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. జాతీయ బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మహనీయుల జయంతులు, వర్ధంతులు నిర్వహించడం కేవలం ఆచారంగా కాకుండా వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యతగా చూడాలని అన్నారు. అంబేద్కర్, జ్యోతిరావ్ ఫూలే, జయశంకర్ సార్, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయులు సమాజ అభ్యున్నతికి జీవితాలను అంకితం చేశారని చెప్పారు. పాపన్న గౌడ్ నాయకత్వం ఆత్మగౌరవం,సమానత్వం, స్వయం పాలనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్యాయానికి వ్యతిరేకంగా ప్రశ్నించే సంప్రదాయం ఉందని, అది ఇలాంటి మహనీయుల త్యాగాల వల్ల ఏర్పడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆశన్న, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ, జిల్లా అధికారులు ఉద్యోగులు సిబ్బంది, బీసీ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

పెట్టుబడుల పేరిట రూ.30 కోట్ల మోసం

-290 మంది బాధితులు -ముగ్గురుని అదుపులోకి తీసుకున్న నాగోల్ పోలీసులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : భారీ వడ్డీ ఆశ చూపిస్తూ పెట్టుబడి దారులను వలలో వేసి కోట్ల రూపాయలు కాజేసిన మోసగాళ్లను నాగోల్ పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. సుమారు 290 మంది నుంచి రూ.30 కోట్ల వరకు వసూలు చేసి మోసానికి పాల్పడిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ ఆర్థిక మోసానికి పాల్పడిన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జాన్ తెలిపిన వివరాల ప్రకారం, బండ్లగూడ ఆనంద్ నగర్‌కు చెందిన కిచ్చ వీరభద్రరావు (51) తన భార్య రాజ్యలక్ష్మి, సహాయకుడు వెంకట దుర్గాప్రసాద్‌తో కలిసి నాగోల్ డివిజన్‌లోని కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, రోడ్ నెంబర్ 13లో 2024 జూన్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని వీరభద్ర ట్రేడింగ్ పేరుతో కార్యాలయం ప్రారంభించారు. ఈ సంస్థలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన వారికి నెలకు రూ.10 వేల చొప్పున వడ్డీ చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ క్రమంలో సుమారు 290 మంది వినియోగదారులు రూ.30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు.మొదట్లో కొంతమందికి వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కల్పించారు. కాగా నిందితులు 2025 మే నెలలో గుర్గాంలో వీరభద్రరావుపై సైబర్ క్రైమ్ కేసు నమోదు కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. అప్పుల భారంతో రూ.30 కోట్లలో రూ.15 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించి, మిగతా రూ.15 కోట్ల చెల్లింపులను నిలిపివేశారు.దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జాన్ మాట్లాడుతూ, అధిక లాభాల ఆశకు లోనవకుండా పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని సూచించారు.

బేకరీ తయారీ కేంద్రంపై దాడి

-రూ.27లక్షల విలువైన సామాగ్రి స్వాధీనం

కార్వాన్,ఏప్రిల్2 ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ, ఎలాంటి అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో బేకరీ ఉత్పత్తులను తయారు చేస్తున్న జిర్రాలోని చాంద్ బేకరీ కేంద్రంపై హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిసిపి అందె శ్రీనివాసరావు పర్యవేక్షణ,టప్పాచబుత్రా పోలీసులు సంయుక్తంగా దాడిచేసి సుమారు రూ.277630విలువైన ముడి సరుకులు,ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకొన్నారు.నిందితుడి ఆసిఫ్ నగర్,అంబేద్కర్ నగర్ కాలనీ నివాసి సయ్యద్ ఖదీర్42ను అదుపులోకి తీసుకోని, వారి వద్దనుండి మైదా 50కేజీలవి 11బస్తాలు,సాస్ 6కార్టన్లు,డాల్డా13 కార్టన్లు,చక్కెర 50కేజీలవి 3 బస్తాలు,కోకోనట్ పౌడర్25 కేజీలు,కేక్ పౌడర్ 20కేజీలవి 8 బస్తాలు,ఆయిల్ 15 కేజీలవి4 టిన్నలు,చికెన్8 కేజీలు,బ్రెడ్ బాక్సులు 84,బరువు తూచే యంత్రం,ఇతర తయారీ పరికరాలు సీజ్ చేశారు.నిందితుడు సయ్యద్ ఖదీర్,టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని నటరాజ్ నగర్‌లో ఖిచాంద్ బేకరీఖి పేరుతో ఎటువంటి ఆహార భద్రత లైసెన్స్,తయారీ లైసెన్స్,ట్రేడ్ లైసెన్స్ లేకుండా అక్రమంగా ఈ కేంద్రాన్ని నడుపుతున్నాడని పేర్కొన్నారు.బేకరీ వస్తువులను అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేస్తూ,ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాడని,కేంద్రంలో ఎటువంటి అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను పాటించడం లేదని,ఇక్కడ తయారైన నాణ్యత లేని ఉత్పత్తులను వివిధ కిరాణా షాపులు,కేఫ్‌లు మరియు హోటళ్లకు సరఫరా చేస్తూ అక్రమంగా లాభాలు గడిస్తున్నాడని పేర్కొన్నారు.నిందితుడిపై టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌లో గోల్కొండ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వెంకటేష్,టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ జి.బాలకృష్ణ,ఎస్.ఐలు కె.వెంకటరమణ,అమ్జద్ షరీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న నిరసన

దోమల తెర ధరించి అసెంబ్లీలో మీడియా సమావేశం

నోరు తెరిస్తే దోమలు నోట్లోకి పోతున్నాయని ఆవేదన

దోమలతెర ధరించి మీడియాతో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

దోమలతో హైదరాబాద్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నోరు తెరిస్తే నోట్లోకి దోమలు వెళ్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్నంగా నిరసన తెలిపారు. నగరంలో దోమల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం దోమతెర ధరించి అసెంబ్లీలోని మీడియా హాల్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. మీడియా సమావేశం కోసం అసెంబ్లీకి ఫాగింగ్ యంత్రం, ఇతర సామగ్రితో వచ్చిన సుధీర్‌రెడ్డిని వాటిని లోపలికి తీసుకెళ్లేందుకు అనుమతి లేదని మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో ఆయన సమావేశాలు లేకపోయినా ఈ కొత్త నిబంధనలు ఎక్కడివని మార్షల్స్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమల బెడదకు భయపడి ఎవరూ హైదరాబాద్ రావడం లేదని, ఇక్కడి నుంచి పారిపోతున్నారనిఆరోపించారు. హైదరాబాద్‌లో దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, లేదంటే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు మరింత నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా వచ్చిన ప్పుడు మాస్కులు పెట్టుకున్నట్లే హైదరబాద్‌లో దోమల బెడద తట్టుకోలేక దోమతెర కుట్టించుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కెబిఆర్ పార్కు ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలి

- మూడు కార్పొరేషన్ల ప్రత్యేక అధికారి జయేష్ రంజన్

పనులను పరిశీలిస్తున్న జయేష్‌రంజన్, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

కేబీఆర్ పార్క్ ఫ్లైఓవర్ పనులను మరింత వేగవంతం చేయాలనీ ఇంజనీరింగ్ అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ ఆదేశించారు. ఈమేరకు గురువారం ఎల్‌విప్రసాద్ ఐ ఆసుపత్రి నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్, రోడ్డు నెంబర్ 45 వరకు క్షేత్ర స్థాయిలో ఫ్లై ఓవర్ పనుల పురోగతిని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్‌లతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూట్రాఫిక్ ఇబ్బందులను శాశ్వతంగా దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ఫ్లైఓవర్ పనులను చేపడుతుందన్నారు. కావున అధికారులు ఈపనులను వేగంగా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి వారం పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు సమీక్షించాలని సూచించారు.పనుల్లో మరింత వేగం పెంచేందుకు ఎంఈఐఎల్ సంస్థ అదనంగా మెషిన్ , మ్యాన్ పవర్‌నుసమకూర్చుకోవాలని కమిషనర్ ఆదేశించారు.ఈతనిఖీలో కమిషనర్ వెంట ఈఈ (ప్రాజెక్ట్స్), డీఈఈ, ఏఈఈ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న మురుగునీటితో దోమల పెరుగుదల

-లార్వా నియంత్రణకు అత్యంత ప్రాధాన్యం - కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

సిబ్బందికి సూచనలు చేస్తున్న కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో 28వ రోజు సందర్భంగా మల్కాజ్‌గిరి నగరపాలక సంస్థ (ఎంఎంసీ) పరిధిలో పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణ చర్యలను కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి సమీక్షించారు. గురువారం నాగోల్ ఎక్స్ రోడ్స్ పరిసర ప్రాంతాలు, మన్సూరాబాద్ వార్డ్ కార్యాలయాన్ని సందర్శించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ (డీసీ)తో పాటు ఎంఎంసీ సిబ్బందితో సమావేశమై, ప్రాంతంలో నెలకొన్న పారిశుద్ధ్య పరిస్థితులపై సమగ్ర చర్చ జరిపారు. ముఖ్యంగా నిల్వ నీటి కారణంగా పెరుగుతున్న దోమల సమస్యపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దోమల నివారణలో భాగంగా లార్వా నియంత్రణ చర్యలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిల్వ నీటి ప్రాంతాలను గుర్తించి అక్కడ లార్వాసైడ్ మందులు వినియోగించడంతో దోమల పెరుగుదలను ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని పేర్కొన్నారు.అదేవిధంగా ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యకలాపాలను మరింత విస్తరించాలని, అవసరమైన పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని సూచించారు. కాలనీలు, స్లమ్ ప్రాంతాలు, మరియు నీరు నిల్వ ఉండే ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి వార్డు స్థాయిలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేసి, నివేదికలను క్రమం తప్పకుండా సమర్పించాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటం ఎంఎంసీ ప్రధాన లక్ష్యమని, పరిశుభ్రత చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తేనే వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు.ఈ క్రమంలో ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు.



హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో పూజలు చేస్తున్న నగర పోలీసు కమిషనర్ సిపి సజ్జనార్

అమరావతిని రాజధానిగా చట్ట సభలు బిల్లును అమోదించడం పట్ల హర్షం

సైఫాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా 'అమరావతి'ని లోక్‌సభ, రాజ్యసభలో అమోదించడం పట్ల సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జి.కుమార్‌చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఇది రైతులు, తెలుగు ప్రజల విజయమని, బిల్లు అమోదానికి మద్దతు ఇచ్చిన బిజెపితోపాటు అన్ని రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలో ఆయన పేదలకు విఠాయిలు, పులిహోర పంపిణి చేసిన సందర్భంగా మాట్లాడారు. తొలుత నవ్యాంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతిని నాటి సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించారని, అయితే 2019లో సిఎంగా వచ్చిన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిని రద్దు చేసి, మూడు రాజధానులుగా ప్రకటించారని ఆయన ఆరోపించారు. దీంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సంవత్సరాల తరబడి ఉద్యమం నిర్వహించారని, ఉద్యమాన్ని పూర్తిగా అణిచివేయడానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం శతవిధాలు ప్రయత్నించిందన్నారు. అయినప్పటికి రైతులు, ప్రజల కోర్కె మేరకు సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఎంతో పట్టుబట్టి తిరిగి రాజధాని అమరావతి రావడానికి ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఇక అమరావతి పేరును కదిలించడానికి ఎవరితరం కాదని ఆయన హెచ్చరించారు.

విద్వేష ప్రసంగాల, విద్వేష నేరాల చట్టం-2026పై క్రైస్తవ సంఘాలు హర్షం

సైఫాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 'విద్వేష ప్రసంగాలు, విద్వేష నేరాల (నివారణ) చట్టం-2026'పై క్రైస్తవ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట క్రైస్తవ సంఘాల నాయకులు సి.ఎ.డానియేల్ అడమ్స్, జెరూసలెం మత్తయ్య తదితరులు సమావేశమై సిఎం రేవంత్‌రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో వచ్చిన సూచనల నేపథ్యంలో బిల్లును సెలెక్ట్ కమిటికి పంపిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. భావ వ్యక్తికరణ, స్వేచ్ఛ పేరుతో మత విశ్వాసాలు, మహిళలు, వ్యక్తుల గౌరవాన్ని కించపరిచే విద్వేష వ్యాఖ్యలను అరికట్టడం అవసరమన్నారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు ఈ చట్టాన్ని త్వరితగతిన అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హనుమాన్ ఆలయంలో జ్యోతి యాదగిరి గౌడ్ పూజలు

హనుమంతుని చిత్రపటానికి పూజలు చేస్తున్న పిసిసి మాజీ కార్యదర్శి లక్పతి జ్యోతి యాదగిరి గౌడ్ తదితరులు

హైదరాబాద్ ఏప్రిల్ 2,ప్రభాతవార్త : అంబర్ పేట నియోజకవర్గం వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకుని హనుమాన్ స్వామిని దర్శించుకుంటున్నారు. ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఆలయాలు పూలతో అలంకరించారు. జై హనుమాన్ నినాదాలతో పరిసరాలు మార్మోగుతున్నాయి. అంబర్ పేట నియోజకవర్గం తిలక్ నగర్ డివిజన్ గోల్నాక వెంకటేశ్వర నగర్, కూరగాయల మార్కెట్లో హనుమాన్ దేవాలయాన్ని మాజీ పిసిసి కార్యదర్శి లక్పతి జ్యోతి యాదగిరి గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.కొందరు భక్తులు ఉపవాసం పాటిస్తూ,హనుమాన్ చాలీసా,సుందరకాండ పారాయణం చేస్తున్నారు.పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు,భజనలు, ఊరేగింపులు నిర్వహించారు.శ్రీరాముని అతి విశ్వాసి అయిన హనుమాన్ స్వామి జన్మదినంగా భావించే ఈ పండుగను ప్రజలు ఎంతో భక్తి భావంతో జరుపుకుంటున్నారు జ్యోతి యాదగిరి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నీ, బబ్లు, నాని, అఖిల్, సత్యనారాయణ, రాజ్ కుమార్, శ్రీను, అజయ్ సుధా, శ్రీనివాస్, చిన్ను బన్నీ పాల్గొన్నారు.

గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. గురువారం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి అరవై గజాలు తెలుగు తల్లి నగర్‌లో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గర్వకారణమైన మహా వీరుడు, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న అన్యాయానికి ఎదురు నిలబడి సామాన్య ప్రజల స్వేచ్ఛ, గౌరవం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావుడని అన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షులు ఎంఎస్.గౌడ్, సభ్యులు రాజు గౌడ్, రమణ, జి. హెచ్. రాజు, పవన్, వెంకటేష్, సుబ్బా రావు, కరాటే శ్రీను, శ్రీను, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, బలరాం రెడ్డి, కోలా శ్రీకాంత్, రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీ నారాయణ, సత్యనారాయణ గౌడ్, తారా సింగ్ పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థకు కోకా రాధాదేవి సేవలు చిరస్మరణీయం

చిక్కడపల్లి ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) : న్యాయ వ్యవస్థకు కోకా రాధాదేవి చేసిన సేవలు చిరస్మరణీయం అని జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు జి. రామగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఇండస్ట్రియల్ ట్రైబ్యునల్1 చైర్మన్ కోకా రాధాదేవి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా లేబర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు జి. రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆమె వృత్తి పట్ల చూపిన నిబద్ధతను, న్యాయవాదులతో ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. రఘురామ్ రెడ్డి ప్రసంగిస్తూ, న్యాయవాదుల పట్ల ఆమె ఎల్లప్పుడూ గౌరవ భావంతో ఉండేవారని, ముఖ్యంగా కార్మిక చట్టాల అమలులో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అనంతరం సన్మాన గ్రహీత కోకా రాధాదేవి మాట్లాడుతూ, తన వృత్తి జీవితంలో సహకరించిన న్యాయవాదులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపనప్రతాప్ తదితరులు

రెజిమెంటల్ బజార్‌లో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేత నందికంటి రవి తదితరులు

,శ్రీహనుమత్ విజయోత్సవ వేడుకలలో పాల్గొన్న బీజేపీ జాతీయ నాయకుడు మర్రి శశిధరరెడ్డి ,నెమలి ఆనంద్ తదితరులు.

వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్



కందికల్ భట్టీనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జన్మదినోత్సవంలో పాల్గొన్న ఊరడి సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, యాదగిరి, స్వామి, శివకుమార్, సాయి, గౌతమ్, శ్రీకాంత్, పులికంటి నరేష్ తదితరులు

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన రథయాత్రలో హనుమంతుడి వేషధారణలో ఎనిమిదివ తరగతి విద్యార్థి విధీత్ అగర్వాల్

నగర వ్యాప్తంగా గల హనుమ ఆలయాలలో వాయుపుత్రుని జన్మదినోత్సవాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. తెల్లవారు జామునే ఆలయాలలో అంజనీపుత్రునికి విశేష పూజలు ప్రారంభమైయ్యాయి. ఆలయ అర్చక స్వాములు

కైసర్ నగర్‌లో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న విజయరెడ్డి

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

హన్‌మాన్ జయంతిని పురస్కరించుకుని సుల్తాన్‌బజార్ హోకర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పి.మమతనంతోష్‌గుప్త,హోకర్స్‌ప్రతినిధులు రాజ్‌గోపాల్, ఉపేందర్‌యాదవ్, ఓంప్రకాష్, కుమార్, కిషోర్, నంతోష్ తదితరులు పాల్గొన్నారు.



హన్‌మాన్‌మందిరంలో పూజలు చేసిన టిపిసిసి లింగ్విస్టిక్ మైనార్టీసెల్ చైర్మన్ మురళీమోహన్ సింగ్



వెంకటేశ్వర పార్కులోని భారీ హనుమాన్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

హనుమాన్ శోభాయాత్రకు స్వాగతం పలుకుతున్న గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బీజేపీ సీనియర్ నేతలు పూస రాజు, మద్దూరి శివాజీ తదితరులు

హనుమాన్ జయంతి వేడుకల్లో స్వామిని దర్శించుకుంటున్న మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్లు సుధీర్ రెడ్డి, మధు సుధన్

అలియాబాద్ శక్కర్‌గంజ్‌లోని దాసాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్, కె.రవిరాజ్, ప్రదీప్ గౌడ్ తదితరులు

ఆర్టీసీ క్రాస్ రోడ్డు హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా హిందూ, ముస్లిం నాయకులు కలిసి పాల్గొని ఐక్యతను చాటుతూ సికింద్రాబాద్ జోన్ శాంతి కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఖైరతాబాద్ శాంతి కమిటీ అధ్యక్షుడు శశికాంత్ అగర్వాల్ తో కలిసి పాల్గొన్న ముస్లిం మత పెద్దలు, నాయకులు మహ్మద్ అలీ, మహ్మద్ ఖదీర్, ఖలీద్, ఖాదర్ ఖాయ్, అర్ఫాత్, ముసా, జమాల్



ఎన్‌టీఆర్ నగర్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో జాలిగం రాకేష్

హనుమాన్ జయంతీ సందర్భంగా గగనపహాడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

సింధూర, ఆకుపూజ, అభిషేకం వంటి పూజా కార్యక్రమాలను జరిపించారు. అనంతరం ఆంజనేయస్వామికి అత్యంత ప్రీతికరమైన వడమాలను సమర్పించారు. సమీప బస్తీల ప్రజలు ఉదయం నుండే ఆలయాలకు చేరుకొని హనుమ

ఎస్సీ రోడ్డులోని శ్రీవీర హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

.ప్రకాశం నగర్ శ్రీవీరహనుమాన్ దేవాలయంలో స్వామి వారు.

హనుమాన్ జయంతి సందర్భంగాజగద్గిరిగుట్ట హనుమాన్ టెంపుల్ వద్దనుండి నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్

రాష్ట్ర హైకోర్టు చంపా దర్వాజ శ్రీ హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న యువ సేనాప్రతినిధులు సుచిత్ అగర్వాల్,జిత్తు,తరుణ్ కుమార్ అగర్వాల్

హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బానుకానర్మద

జగద్గిరిగుట్ట కొండపై గల సాలాసర్ నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

బోయిన్‌పల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దర్శనం కోసం బారులు తీరారు. స్వామికి పండ్లు ఫలాలు, తమల పాకులు, వడమాలలు సమర్పించి సేవించారు. రాత్రికి హనుమా విగ్రహాలతో పలు బస్తీలు,కాలనీలలో శోభాయాత్ర జరిగింది. ఆంజనేయస్వామి దేవాలయాలకు వెళ్ళే దారులను విద్యుత్ దీపాలతో, కాషాయ తోరణాలతో, డిజిటల్ ఆర్చీలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్థానిక పోలీసులు తగిన బందోబస్తు కల్పించారు.

ట్యాంక్ బండ్ శివ సేవా దృక్పథం స్ఫూర్తిదాయకం

-దంపతులను సన్మానించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

ట్యాంక్ బండ్ శివ సేవా దృక్పథం అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం కలెక్టరేట్ నందు శివ దంపతులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారు అందిస్తున్న మానవీయ సేవలను ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శివ సేవా దృక్పథం ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభినందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మానసిక ఆందోళనలతో ఉన్న పిల్లలకు మనోధైర్యం నింపేందుకు అలాగే డ్రగ్స్ నివారణపై యువతకు జరిగే నష్టాలపై అవగాహన కల్పించే విధంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే ట్యాంక్ బండ్, ఇతర ప్రాంతాల్లో పురుషులు, మహిళలు , వృద్ధులు అలాగే యువత దాదాపు 140 మందికి పైగా ఆత్మహత్య చేసుకునే అనేక సందర్భాల్లో వాళ్లను రక్షించటం జీవితం యొక్క విలువలను తెలియ చేయడం జరుగుతుంది, అలాగే ట్యాంక్ బండ్ ఇతర ప్రాంతాల్లో చనిపోయిన వారిని కూడా వెలికి తీసి వారి కుటుంబ సభ్యులకు అందించునున్నట్లు వివరించారు. తన పిల్లల యొక్క స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. ముఖ్యంగా ట్యాంక్ బండ్ పరిధిలోని కట్ట మైసమ్మ టెంపుల్ వద్ద వచ్చే పర్యటకులు, మహిళల కొరకు వాహ్రూమ్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తదుపరి దంపతులకు కలెక్టర్ ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు.

శివ దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

సర్వాయి పాపన్న పోరాటం స్ఫూర్తి దాయకం: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి గురువారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఓల్డ్ అల్వాల్‌లోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద కొలువు తీరి ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూల మాలలు సర్పించి నివాళులర్పించారు. సామాజిక సమానత్వం కోసం పాపన్న ఎడతెగని పోరాటం చేశారని మైనంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ గౌడ సంఘం అధ్యక్షుడు సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ నేతలు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాపన్న విగ్రహం వద్ద మైనంపల్లి

పాతకక్షలు కారణంగా యువకుడిపై కొడవలితో దాడి

హత్యాయత్నానికి ప్రయత్నించిన ముగ్గురు సేల్స్‌మెన్‌లు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 2 ప్రభాతవార్త : పాత కక్షలు కారణంగా ఓ యువకుడిపై ముగ్గురు యువకులు కలిసి కత్తి,గొడ్డలి,కొడవలితో దాడి చేసిన సంఘటన గురువారం తెల్లవారు జామున మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం...శాస్త్రిపురంకు చెందిన మహ్మద్ ఫహద్ అలియాస్ ఫహద్ బాబా (19) కూలి పని చేస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు.కాగా గతంలో మహ్మద్ ఫహద్ పాతబస్తీ జహానుమా ప్రాంతానికి చెందిన సేల్స్‌మెన్ సయ్యద్ షాబాజ్ (19)పై దాడి చేశాడు.దీనిని మనస్సులో పెట్టుకున్న షాబాజ్ ఏలాగైనా మహ్మద్ ఫహద్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు.ఈ నేపథ్యంలోనే షాబాజ్ అతని స్నేహితులైన శాస్త్రిపురంకు చెందిన సేల్స్ మెన్ షానవాజ్ ఖాన్ (20),నవాబ్ సాహెబ్‌కుంటకు చెందిన సేల్స్‌మెన్ రిజ్వాన్ సులేమాన్ బహర్ముజి (18)తో కలిసి మహ్మద్ ఫహద్‌ను హత్య చేయాలని పథకం వేశారు.ముగ్గురు కలిసి గురువారం తెల్లవారు జామున శాస్త్రిపురంలోని అదీబా హోటల్ సమీపంలో కత్తి,గొడ్డలి,కొడవలితో మహ్మద్ ఫహద్‌పై దాడి చేశారు.ఈ దాడిలో మహ్మద్ ఫహద్‌కు తల వెనుక భాగం,ఎడమ చెవి, భుజంపై తీవ్ర గాయాలు అయ్యాయి.గాయాల పాలైన మహ్మద్ ఫహద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.నిందితులు వద్ద నుంచి హత్య చేయటానికి ఉపయోగించిన గొడ్డలి,కత్తి, కొడవలిని స్వాధీనం చేసుకున్నారు.నిందితులు సయ్యద్ షాబాజ్,షానవాజ్ ఖాన్,రిజ్వాన్ సులేమాన్ బహర్ముజిలను పోలీసులు అరెస్ట్ చేసి రిమిండ్‌కు తరలించారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్‌లో పేకాట - గ్యాస్ డెలివరీ బాయ్స్ అరెస్ట్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ డెలివరీ బాయ్స్ పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కిన ఘటన ఆసక్తికరంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, యూసుఫ్‌గూడలోని కృష్ణానగర్ బీ బ్లాక్‌లో ఓ ఇంటిలో ఐదుగురు యువకులు డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అరెస్టు అయిన వారందరూ గ్యాస్ డెలివరీ బాయ్స్ కావడం విశేషం. రోజూ సిలిండర్లు సరఫరా చేస్తూ సంపాదించిన డబ్బులను పేకాటలో ఖర్చు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సుమారు రూ.10,200 నగదు మరియు ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో సన్నీ (25), ఎస్. నాగేశ్ (29), హెచ్. రాజప్ప (29), చిమ్మిడే ఏకనాథ్ (32), చిమ్మిడ్ విఠల్ (39) ఉన్నారు. విచారణలో వారు పార్టీ సందర్భంగా కలిసి జూదం ఆడినట్లు ఒప్పుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిఇ దర్యాప్తు చేస్తున్నారు.

గర్భిణీలకు చెక్కులు, డెలివరీ కిట్ల పంపిణీ

నిజాంపేట్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్‌లో గురువారం గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ, ఉచిత కాన్పులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడపిల్ల పుడితే రూ.6,000, మగపిల్లవాడు పుడితే రూ.5,000 చెక్కులు అందజేయడంతో పాటు మమత డెలివరీ కిట్‌ను లబ్ధిదారులకు అందించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్ స్వయంగా చెక్కులు, కిట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ, మమత హాస్పిటల్‌లో కాన్పులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు ఇది గొప్ప అవకాశమని, ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చలివేంద్రాలు ప్రయాణీకులకు ఎంతో మేలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: బాటసారులకు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు యువత ముందుకు రావాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో 10 చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు వైష్ణవి యాదవ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు అల్లాడి గౌరి శంకర్, వెంకట్ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురవి శ్యాంసుందర్ రెడ్డి, నందికంటి రవి, బొట్టు రాజు, సాయిప్రసాద్, నర్సింగ్, శేఖర్ ముదిరాజ్, శ్రీనాథ్, బాబురావ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, వైష్ణవి యాదవ్ తదితరులు

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నరేశ్ ముదిరాజ్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మేడ్చల్ మల్కాజ్‌గిరిజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ డివిజన్ బాపూనగర్‌కు చెందిన బంటు నరేశ్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరిజిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల మధ్య బంటు నరేశ్ ముదిరాజ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. భారత్‌జోడో యాత్రలో జాతీయ కాంగ్రెస్‌నాయకులు రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో విస్తృతపాదయాత్రలో బంటు నరేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు. గత ఆరు దశాబ్దాలుగా తండ్రి పెంటయ్య ముదిరాజ్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఎదుగుదలకు కృషిచేశారు. పార్టీపిలుపుమేరకు వివిధ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేస్తానని నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బంటు నరేశ్ ముదిరాజ్ పేర్కొన్నారు.

ఎనిమిది లక్షలతో బాలుడి అదృశ్యం...

కెపిహెచ్‌బి కాలనీలో మిస్సింగ్ కేసు నమోదు...

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలుడు నగదు బంగారంతో అదృశ్యమైన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్‌బి కాలనీలోని ఆదిత్య నగర్‌కు చెందిన నాగర్జున రెడ్డి కుమారుడు సిద్దార్థ రెడ్డి (17) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అయితే గురువారం ఉదయం ఇంటి నుండి బైక్‌పై బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వెళ్లే ముందు తన బైక్‌ను ఎక్కడో ఒకచోట వదిలేస్తా అని ఒక లేఖ రాసి ఇంట్లో పెట్టాడు. లెటర్ చదివిన తండ్రి నాగార్జునకు అనుమానం రావడంతో బీరువాలో ఉన్న నగదు బంగారం కోసం వెతకగా అవి కనిపించలేదు. తన కొడుకుతోపాటు బీరువాలో ఉన్న ఎనిమిది లక్షల రూపాయల నగదు, తొమ్మిది తులాల విలువ చేసే బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్‌లో నాగర్జున రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆమ్ ఆద్మీ ఆధ్వర్యంలో అన్నదానం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా ఫిల్మ్‌నగర్ చౌరస్తాలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత విజయ రెడ్డి మల్లంగి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న విజయరెడ్డి మల్లంగి


మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములు, సబ్ రిజిస్టర్ అరవింద్ బాబులను కలిసి ఈనెల 5 డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి , 14న జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్ ,నందిగామ నరసింహ ఏ సూర్యం జీవన్ దాస్ శ్రీనివాస్ పంబల రాజు పత్యారానరసింహ గుడిసె యాదయ్య మంత్రి చంద్రశేఖర్ గొడుగు సంజీవ డేవిడ్ దయానంద్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

హనుమజయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

కూకట్‌పల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వివేకానంద నగర్ డివిజన్‌లో గల ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మజ్జిగ, పానకం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య తదితరులు పూజలు నిర్వహించి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు శేఖర్ ప్రదీప్ రెడ్డి, జగదీష్, రవీంద్రరావు, రమేష్, నరహరి గౌడ్, మారుతి, ప్రసాద్, అఖిల్, కళ్యాణ్, రాకేష్, జైహింద్, సోనాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సిగరెట్ ఇవ్వలేదని దాడి..
యువకుడికి గాయాలు

అత్తాపూర్ ఏప్రిల్2,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పరిధిలోని ఆర్ మాన్ పాన్ షాప్ వద్ద స్వల్ప కారణంతో జరిగిన దాడి ఉద్రిక్తతకు దారితీసింది. సిగరెట్లు లేవని చెప్పినందుకు షాప్ నిర్వాహకుడు వసీమ్‌పై సుమారు 10 మంది వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వాగ్వాదం కాస్తా గ్యాంగ్ దాడికి దారితీయడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దాడి అనంతరం దుండగులు అక్కడి నుండి పరారవ్వగా, బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 1150 sft Apartment for Sale @ Malti Naik Plaza Abids 65 Lac only, Call 7416393362 or 9573284811

(Ro.No.26-61)

CHANGE OF NAME

★ I, BHAGYA LAKSHMI, R/o H.No. 10-8/8, Rajeev Gruha Kalpa Nizampet near Pragati Nagar, Hyd, T.S. changed my name as "Amda BHAGYA LAKSHMI" W/o Amda Sri Hari.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఢిల్లీ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం
(DIAC) ఢిల్లీ హైకోర్టు క్యాంపస్, S-బ్లాక్, జాకీర్ హుస్సేన్ మార్గ్, న్యూఢిల్లీ-110503
(ఫోన్: 011-23386492, ఫ్యాక్స్: 011-23386493, వెబ్‌సైట్: http://dhcdiac.nic.in/)

వీరికి,
A గుణరంజన్ ...ప్రతివాది
ప్లాట్ నం. 201, G-బ్లాక్, సాహితీ సిరి సిగ్నేచర్, గుట్టల బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500033
ANILKUMARGUNARANJAN@GMAIL.COM
9515101967
శ్రీమతి గాయత్రి గుణరంజన్
ప్లాట్ నం. 59, కావూరి హిల్స్, ఫేజ్-2, అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ, డాక్టర్స్ కాలనీ, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500033
ANILKUMARGUNARANJAN@GMAIL.COM
వీరి మధ్య మధ్యవర్తిత్వ విషయంలో:
AXIS ఫైనాన్స్ లిమిటెడ్ VS
A గుణరంజన్ & ANR.
Arb. No.: ARB.P./882/2025
Case Ref. No.: DIAC/11722/10-25
(DIACతో భవిష్యత్తు కమ్యూనికేషన్‌లకు ఈ రిఫరెన్స్ నం. కోట్ చేయండి)
Sir/Madam,
25.02.2026న విజ్ఞులైన మధ్యవర్తి గారి ఎదుట మీ తరపున ఎవరూ హాజరు కాలేదు. ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ తనూజ్ ఖురానా ఒకే ఒక్క ఏకైక మధ్యవర్తి యొక్క నిర్దేశాల ప్రకారం పై విషయంలో, హియరింగ్ యొక్క తర్వాతి తేది: 08.04.2026న ఉ.11:00 గం. వద్ద హైబ్రిడ్ పద్ధతి ద్వారా నిర్వర్తించుటకు నిర్ణయించబడింది. పార్టీలు/న్యాయ సలహాదారులు నిర్ణయింపబడిన సమయం మరియు తేదీన వారి హాజరును నిశ్చయపరచవలెను. (పై క్యాన్సిల్ ఆర్బిట్రేషన్ కేసులో విజ్ఞులైన ఒకే ఒక్క ఏకైక మధ్యవర్తిచే 25.02.2026న జారీ అయిన ఉత్తర్వు యొక్క ఒక కాపీ జతపరచబడిన దానిని దయచేసి గమనించండి).
శ్రీమతి నేహా గుప్తా సింగ్ (జాయింట్ రిజిస్ట్రార్-II)
మధ్యవర్తులకు కాపీ:
1. శ్రీ తనూజ్ ఖురానా
tanujkhurana@gmail.com

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, SWM & ట్రాన్స్‌పోర్ట్, సికింద్రాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
టెండర్ నం.: 13/EE(SWM & Tr)MMC/2026-27, తేది: 06.04.2026, (7 రోజులు)
పని పేరు: 01.04.2026 నుండి 31.03.2027కు 12 నెలల కాలానికి MMCకు బిట్ సోర్స్ ప్రాతిపదికపై వార్డ్ ఎన్‌టొమాలజీ సూపర్‌వైజర్ (WES) యొక్క 10 నం.ల ఏర్పాటు. అంచనా ధర లక్షలలో: రూ.34.61 లక్షలు. ఈవెంట్స్, తేదీ & సమయం: I) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ (ప్రారంభ తేది: 06.04.2026 సా.04.00 గం. వద్ద. II) డౌన్‌లోడ్ ముగింపు తేది: 13.04.2026 మ.03.30 గం. వద్ద. III) బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ & సమయం: 13.04.2026 సా.04.00 గం. వద్ద. IV) ప్రైస్ బిడ్ తెరచుట: 13.04.2026 సా.04.30 గం. వద్ద. అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్, HUDA కాంప్లెక్స్, తార్నాక, సికింద్రాబాద్. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, SWM & రవాణా
DIPR.No.43-PP/CL/Advt/1/2026-27, తేది: 02.04.2026

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, (M),MMC(HQ), తార్నాక హుడా కాంప్లెక్స్, హైదరాబాద్
కొటేషన్ ప్రకటన
కొటేషన్ ప్రకటన నం.: EE/MMC(HQ)/2025-26/10, తేది: 02.04.2026
03.04.2026న లేదా ముందు, దిగువ సంతకందారునికి చేరేటట్లుగా క్రింది అంశాల పనికి పేరొందిన సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. కొటేషన్ 03.04.2026న సా.4.00 గం. వరకు లేదా ముందు స్వీకరించబడును మరియు సా.4.30 గం. వద్ద వాటిని తెరవబడును. ఇతర వివరాలు కార్యాలయ వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M) వారి నుండి పొందవచ్చును.
(క్ర.సం.1) 5mm SB పై ఎకో సాల్వెంట్ మేట్ లామినేషన్ 2) కట్ వినైల్ నం. ఫ్లేక్స్‌తో బ్లాక్ ఎక్రెలిక్ 3) స్టార్ బ్యాకెట్ ఫ్లెక్స్ (ప్రింటింగ్ 4) వైట్ లామినేషన్‌తో వినైల్ క్లియర్ రివర్స్ 5) టఫ్‌న్ గ్లాస్‌తో కొత్త క్లియర్ గ్లాస్ 8mm దళసరి 6) ఉడెన్ నేమ్ ప్లేట్స్ (18 అం' × 12 అం'.) (క్ర.సం.1 నుండి 5 వరకు కావలసిన కొటేషన్: అస్సెంటికే రేట్/sft.: 6వ క్ర.సం: రేట్/ఒక్కంటికే.
షరతులు: 1) 03.04.2026న సా.4.00 గం. వరకు లేదా ముందు కొటేషన్లు తప్పక చేరవలెను. మరియు వాటిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M), MMC (HQ) కార్యాలయం, HUDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్‌లో సా.4.30 గం. వద్ద తెరవబడును. 2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M), MMC (HQ) వారికి ఏ కారణం చెప్పనక్కర్లేకుండానే కొటేషన్లు రద్దు చేసే హక్కు రిజర్వ్ అయి ఉన్నది. సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M), MMC (HQ) తార్నాక, హైదరాబాద్.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M), మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ (HQ) తార్నాక
DIPR.No.60-PP/CL/Advt/1/2026-27, తేది: 02.04.2026

హనుమాన్ జయంతి...అన్నదానం

కంటోన్మెంట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ సీతారాంపూర్, బావూజీ నగర్ ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, సదాకేశవరెడ్డి, మాజీ బోర్డు మెంబర్ పాండు యాదవన, హ్యూమన్ పౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ బాంటియా, నాయకులు డ్రైక్లీనింగ్ ప్రకాశ్, సాయిబాబా యాదవ్, పరుషోత్తం రెడ్డి, అనీల్, ప్రదీప్ పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కెపిహెచ్‌బి కాలనీలో వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి...

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గృహంలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతుందన్న సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి విటులతోపాటు మహిళలను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్‌బి కాలనీలోని శ్రీ సాయి నగర్ ప్రైమ్ టైం హోటల్‌లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం రాత్రి దాడి చేశారు. ఇక్కడి రూమ్ నెంబర్ 106లో ఇద్దరు విట్టలతో పాటు ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (HYDERABAD (SOUTH))
ARC [illegible] OF 2026
BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, [illegible] BRANCH, [illegible] ...DISPUTANT
AND
MRS. P. SARALA RAO & OTHERS ...OPPONENT
[illegible]
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/- [illegible] CHAKRADHAR ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (HYDERABAD (SOUTH))
ARC [illegible] OF 2026
BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, [illegible] BRANCH ...DISPUTANT
AND
MRS. [illegible] & OTHERS ...OPPONENT
[illegible]
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/- [illegible] CHAKRADHAR ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (HYDERABAD (SOUTH))
ARC [illegible] OF 2026
BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, [illegible] BRANCH ...DISPUTANT
AND
MRS. P. SARALA RAO & OTHERS ...OPPONENT
[illegible]
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/- [illegible] CHAKRADHAR ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.S.H.B COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, AT: HYDERABAD
[illegible]
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.S.H.B COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, AT: HYDERABAD
[illegible]
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.S.H.B COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, AT: HYDERABAD
[illegible]
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.S.H.B COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, AT: HYDERABAD
[illegible]
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI ADVOCATE
[illegible] SECUNDERABAD

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.S.H.B COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, AT: HYDERABAD
[illegible]
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI ADVOCATE
[illegible] SECUNDERABAD

హనుమాన్ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గురువారం నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. హనుమంతుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.



అమీర్ పేట డివిజన్...

అమీర్ పేట డివిజన్ లోని కుమ్మరి బస్తీలో గల పంచముఖి హనుమాన్ టెంపుల్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. అదేవిధంగా బుద్దా నగర్‌లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హనుమంతుడికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం బిజెఆర్ నగర్‌లో గల హనుమాన్ వ్యాయామశాలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని హనుమంతుడికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహన్, గులాబ్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, వేణు గౌడ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, ఉత్తమ్ సింగ్, సాయి, కుమార్ తదితరులు ఉన్నారు.

సనత్ నగర్ డివిజన్..

సనత్ నగర్ డివిజన్‌లోని బికె గూడ పార్క్ వద్ద నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. హనుమంతుడికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, పీయూష్ గుప్తా, ఆకుల రాజు, మోహన్ నాయుడు, శేఖర్, ప్రదీప్ గౌడ్, నారాయణ రాజు తదితరులు ఉన్నారు.

లేబర్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

చిక్కడపల్లి ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) : లేబర్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కె. నిర్మల్ కుమార్ ప్రసాద్ గురువారం తెలిపారు. 2026..2027 సంవత్సరానికి గాను జరిగిన ఈ ఎన్నికల్లో అసోసియేషన్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అధ్యక్షుడుగా తిరుపతి రెడ్డి వంచ, ఉపాధ్యక్షుడుగా డి.విలాస్, ప్రధాన కార్యదర్శిగా సి హెచ్. ప్రతాప్ లింగం, సంయుక్త కార్యదర్శి గా టి.వి. రమేష్, కోశాధికారి గా ఎం. కిరణ్ కుమార్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి గా అబిద్ హుస్సేన్, మహిళా ప్రతినిధి గా ఏ.ఎస్ రవియా బేగం , కార్యవర్గ సభ్యులుగా మహిమలూరు శిరీష, వి.ఎస్ చందన ఎన్నికైన వారిలో ఉన్నారు. పై పదవులకు ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో పాటు, ఉపసం హరణ గడువు ముగిసేసరికి మరెవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
O.S.NO. 105 OF 2026
Between:
Donkena Bhasker & Another ...Plaintiffs
AND
The Tahsildar, Keesara and Another ...Defendants
To,
All Concerned
Please take notice that the Plaintiffs herein have filed the above suit for declaration of Plaintiffs as the legal heirs of Late Donkena Nirmala Alias D.Nirmalamma before the Hon'ble I Additional Junior Civil Judge Cum I Addl Judicial Magistrate of First Class, Medchal-Malkajgiri District, at Kushaiguda for property of the deceased All that the Plot bearing No.83, admeasuring 252.0 Sq.yards, in survey No.406 & 410, Situated at Dammaiguda Village, Kessara Mandal, Medchal-Malkajgiri District, Telangana, NORTH: 30' Wide Road, SOUTH: Plot No.82, EAST: Plot No.84, WEST: Owner's Land & 30 Wide Road.
Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on **20.04.2026 at 10.30 A.M** through counsel or in person failing which the matter will decided on merits.
// BY ORDER OF THE COURT //
Sd/-
D.SHIVA KUMAR GOUD,
Advocate
Office at: Plot No.595-A, 1st Floor, Eastern Part, Weavers Colony, Kapra, Medchal-Malkajgiri District, Hyderabad 500062.
Cell No. 9849317817

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MEDIPALLY
O.S.No. [illegible] OF 2026
[illegible]
(By Order of the Hon'ble Court)
Sd/- [illegible] ADVOCATE
[illegible] Hyderabad, Telangana
CONTACT: [illegible]

IN THE COURT OF THE HON'BLE 1st ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, UPPAL COURTS, AT MEDIPALLY
O.S. No. 96 of 2026
Between:
Smt. R. Bhavani and others ...Plaintiffs
AND
The Tahsildar, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, and another ...Defendants
To:
Whom so ever it may concern (Defendant No.2)
Whereas the plaintiffs herein have filed the above mentioned suit against the defendants, to declare the plaintiffs as legal heirs of Late Sri. G.G. Naresh. The above mentioned suit i.e. O.S. No. 96 of 2026 is posted to 17-4-2026, for appearance of defendant No. 2. If anybody is having any objection against the same may appear either in person or through their counsel with their defence pleadings if any at 10:30 A.M on the above said date, before the above mentioned Hon'ble court, failing which, the suit will be heard and determined ex-parte.
(BY THE ORDER OF THE COURT)
V. Raghunath ADVOCATE
H.No. [illegible], Surya Nagar Phase-V, K.K.C.Puram, [illegible] Secunderabad

IN THE COURT OF THE HON'BLE V SR. CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.
E.P. No. [illegible] OF 2024
IN
O.S. No. [illegible] OF 2010
Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Tarnaka Branch ...Decree Holder
And
Mr. K. Venkatesh & Others ...Judgment Debtors
To:
Mr. M.A. Rauf Shareef, S/o. M. Nazir Ibrahim, R/o. H.No. 1-8-700/12, Padma Colony, Nallakunta, Hyderabad. (Property Situated at Amberpet) ...JDR No.2
Mrs. M. Padma, W/o. M.A.Rauf Shareef, R/o. H.No.1-8-700/12, Padma Colony, Nallakunta, Hyderabad. (Property Situated at Amberpet) ...JDR No.3
Please take notice that the above Execution Petition filed against you for recovery of amount Rs.[illegible] (Rupees Eight Lakhs Ninety Four Thousand Six Hundred Three Only) and the same is posted to 27.04.2026 for your appearance before this Hon'ble Court at 10:30 A.M. If you fail to appear before this Hon'ble Court on that day, the matter will be heard and decided ex-parte.
// BY ORDER OF THE COURT //
K. CHAKRADHAR, ADVOCATE FOR DECREE HOLDER
H.No.[illegible], PADMARAO NAGAR, HYDERABAD.

NOTICE FOR APPEARANCE OF RESPONDENT/DEFENDANT
IN THE COURT OF THE HON'BLE X SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD.
I.A.No. [illegible] OF 2025
IN
O.S. No. [illegible] OF 2024
Between:
Smt. [illegible] ...Petitioner/Plaintiff
AND
Smt. [illegible] & Others ...Respondents/Defendants
To:
[illegible]
Please take notice that the Petitioner/Plaintiff has filed an application to set aside the orders passed by the Hon'ble Court [illegible]
By the order of the court.
[illegible] Advocate
[illegible]

ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి : మందడి విజయసింహారెడ్డి

మారుతి మందిర్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, ధర్మకర్తలు, బొట్టు శ్రీనివాస్, గౌని చంద్రయ్య, బద్దం సురేందర్ రెడ్డి తదితరులు

మలక్ పేట , ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తానని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ శ్రీ మారుతి మందిర్ దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, బద్దం సురేందర్ రెడ్డి లు విచ్చేసి దేవాలయం ధర్మకర్తలు చిట్టంపల్లి కిరణ్ కుమార్, గౌని చంద్రయ్య, బొట్టు శ్రీనివాస్, నరేందర్ తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతి మందిర్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ రవీందర్ రెడ్డి, సూపర్ వైజార్ గోవర్ధన్, ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మలతోపాటు నాయకులు శ్యాం రావు పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఓల్డ్ మలక్ పేట్ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి

ఓల్డ్ మలక్ పేట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, ఆలయ ఫౌండర్ చైర్మన్ బాబు సుదర్శన్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 2 ,ప్రభాతవార్త: ఓల్డ్ మలక్ పేట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయం చైర్మన్ దేవులపల్లి మట్టపల్లి నరసింహారావు, ఫౌండర్ చైర్మన్ బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ హనుమాన్ జయంతి వేడుకలలో మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మట్టపల్లి నరసింహారావు, ఫౌండర్ చైర్మన్ బాబు సుదర్శన్ లు మాట్లాడుతూ శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయంలో గణపతి, గౌరీ, నవగ్రహ హోమము, ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, నిత్య పూజలు, అలంకారము, సింధూర పూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని వివరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు కన్నా, నరసింహారావు, చుక్క కృష్ణ, వెంకటేష్, వాసు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో ఘనంగా హనుమాన్ జయంతి



హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖర శర్మ తదితరులు

మలక్ పేట , ఏప్రిల్ 2, ప్రభాతవార్త : మలక్ పేట పల్టాన్ లోని శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు,కాసుల చంద్రశేఖర శర్మ, దేవాలయం ఇఓ జోషి మార్తాండరావు, చైర్మన్ సూగురు రమేష్, దేవాలయం సభ్యులు శెట్టి విజయకుమార్, నప్పటికే మేనేజరు, ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేసామన్నారు. అక్రమ సొమ్మును రికవరి చేస్తామని, క్రిమినల్ కేసులు పెడతామన్నారు. కార్యక్రమంలో ఎండీ కాటిపల్లి లింగారెడ్డి, ఏఓ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.

పవన పుత్రుడి దీవెనలు అందరిపై ఉండాలి : ఉపేందర్ రెడ్డి

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చిలుక ఉపేందర్ రెడ్డి

ఎల్.బి. నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ఆర్కేపురండివిజన్ పరిధిలోని శ్రీరామకృష్ణాపురం ఐటిడిఈఎస్ కోపరేటివ్ సొసైటీ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్త సతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి తమలపాకుల మాలతో అలంకరణ చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేయగా, దేవాలయ కమిటీ డైరెక్టర్ సాయి కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, పెద్దపూర సైదులు, వినయ్, వసుదేవుల నాగేష్, కాళిదాసు, రాధ, అర్చన, నాగమణి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాపురంలో ఘనంగా హనుమాన్ జయంతి

స్వామివారి పూజలో పాల్గొన్న శశిధర్ రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: చైతన్యపురి డివిజన్ ద్వారకాపురం కాలనీలోని శ్రీగణేష్ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సబ్యులు టీ.సురేష్ నాయుడు, కె.శశిధర్ రెడ్డి, కె.వినోద్ కుమార్ అధ్వర్యంలో భక్తుల గోల హల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం

హనుమాన్ దేవాలయంలో కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

పూజలు నిర్వహిస్తున్న మాజీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో క్యూ లైన్లు దేవాలయం ముందున్న రోడ్డు మీదకు వచ్చాయి. జై శ్రీరాం నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి అభిషేకము అనంతరం చండీ సహిత మన్యుసూక్త హోమం, అర్చనలు, ఆకు పూజలు నిర్వహించారు. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, దేవాలయ పాలక మండలి ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి తదితరులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పాలక మండలి ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు, కార్యనిర్వాహణాధికారి లావణ్యలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీసులు తగిన బందోబస్తును ఏర్పాటు చేశారు.

భారీ శోభాయాత్రగా తరలిన భక్తులు....

విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్‌ల ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి భారీ శోభాయాత్రను నిర్వహించారు. శోభాయాత్ర కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై కోఠి మీదుగా ప్రధాన ర్యాలీలో కలిసి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది. ముఖ్య అతిథిగా సాయి ధామము పీఠాధిపతి స్వామి రామనంద ప్రభు హాజరై శోభాయాత్రను ప్రారంభించారు.

చంపాపేట చౌరస్తాలో....

ర్యాలీగా తరలివెళ్తున్న భక్తులకు చంపాపేటలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్లు, పండ్లను పంపిణీ చేశారు. ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజ, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు రామ్ లక్ష్మణ్, అభి, పాండు, శ్రీను, సన్ని, కిట్టు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో హనుమాన్ విజయోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకన్న, పూజారి రవీందర్‌శర్మ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బజారు పాండు గౌడ్, ఆలయ కమిటి సభ్యులు బికుమళ్ల అంజయ్య గుప్తా, ఈగ అంజనేయులు, తుమ్మల దేవి రెడ్డి, భూసం రఘునాదజ్ రెడ్డి, వర్కాల మధన్ గౌడ్, కడప నర్సింగ్, కిషన్ నాయక్, సంతోష్ కుమార్, రాఘవేంద్దర్, బీమ్ సేన్, కాంగ్రెస్ నాయకులు వల్లపు శ్రీకాంత్ యాదవ్, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళీ కృష్ణారెడ్డి, సచిన్, చింటు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆలయంలో పూజలు నిర్వహించారు. రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, ఆలయ కార్యదర్శి విజయభారతి, శంకర్‌ల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలు ఆనందోత్సవాలతో చేసుకోవడం అభినందనీయమన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు నిర్వహించారు. అనంతరం దుపట్ల కృష్ణ, అంజలి,అంజన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అదే విధంగా రామంతాపూర్ పిఎస్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో పలువురు నేతలు పూజలు నిర్వహించారు. చిలుకానగర్‌లో బిఆర్ఎస్ నేత గుడి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉప్పల్‌లో టూర్స్‌అండ్ ట్రావెల్స్ యజమానుల ధర్నా

ఉప్పల్ ఆర్‌టివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ నేతలు

ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జివో 60కి వ్యతిరేకంగా తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ రవాణా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ టూర్స్‌అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పి.మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఇలిటం నరసింహారెడ్డి, టి.రెడ్డప్ప, కోశాధికారి ఎం.కొండల్‌రెడ్డి, ఎ.అనంద్, టి.రామ్మోహన్‌గౌడ్, బి.యాదయ్య, కె.సోమయ్య, ఎస్.వెంకటేష్, రమణారెడ్డి, షరీప్, అనిల్‌కుమార్,ఎ.బాల్‌రెడ్డి, ఎం.సంతోష్‌రెడ్డి, వి.శోభన్, అద్వాయిజర్లు అశ్విన్‌రెడ్డి, ముకుందరెడ్డి, జి.రాములు, పి.శ్రీనివాసులు, ఎం.మధు, నరేష్‌గౌడ్, మధుసూధన్‌రెడ్డి, మహేష్, వి.గోపినాథ్, ఎం.సంతోష్‌కుమార్,పి.సత్యనారాయణరాజు, టి.ప్రభాకర్, ఎం.శంకర్, జగదీశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు తదితరుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రెడియం స్టిక్కర్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున కుంభకోణం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలకు విరుద్దంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మరో నాలుగు కంపెనీలకు టెండర్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఎఆర్ఐ అనుమతి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం భారీ స్కాంకు తెరతీసిందని తెలిపారు. ఒక్కొ వాహనానికి రూ.7వేల నుంచి పది వేల వరకు ఖర్చు వస్తుందని వారు తెలిపారు. జివో 60 రద్దు చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామిన హెచ్చ రించారు.రాష్ట్ర మంత్రివర్గంలో కొందరు పెద్దలు రెడియం స్కామ్‌లో ఉన్నారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో పలువురు టూర్స్‌అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడ-గుర్రంగూడ రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాల కుప్పలు

-ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి
-రోడ్డుపై కుప్పల ముందు బైఠాయించి నిరసన

నడి రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అల్మాస్‌గూడ మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్‌గుల్ డివిజన్ కిందకు వచ్చే అల్మాస్‌గూడ–గుర్రంగూడ రోడ్డు నిర్మాణం/ మరమ్మతులు చేయించడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమయ్యారని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ఆరోపించారు. ఇక్కడి అధ్వాన్న రోడ్డుపై భారీగా భవన నిర్మాణ వ్యర్థాలను కుప్పలుగా పోయడం వల్ల ఈ ప్రాంతం గుండా వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ మేరకు ఆయన అక్కడికి చేరుకొని రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలను పోసిన నేతల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆయన అక్కడే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అల్మాస్‌గూడ మాజీ సర్పంచ్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి సైతం అక్కడికి చేరుకొని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే రోడ్డుపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేసిన రాంరెడ్డి మాట్లాడుతూ రెండు గ్రామాల లింక్ రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో గతంలోనే తాను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో 21 లక్షలు మంజూరు చేయించానని గుర్తు చేశారు. అప్పట్లో మొక్కుబడిగా వెట్ మిక్స్ రోడ్లపై వేసి చేతులు దులుపుకున్నారనీ ఆ తర్వాత రోడ్డు మరింత అధ్వాన్నంగా మారిందని అన్నారు. అయితే కాంగ్రెస్ నేతలు రోడ్డును పునర్నిర్మించడమో లేదా మరమ్మతులు చేయించడమో చేయాలే తప్ప రోడ్డుపై గుంతలను పూడ్చే నెపంతో వ్యర్థాలను పోయడం సరికాదని అన్నారు. దీని వల్ల రహదారిలో ప్రజలు సమస్యలు పెరుగుతాయే తప్ప తగ్గవని అన్నారు. ఇదిలా ఉండగా మాజీ కార్పొరేటర్ ఏకంగా రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగడం చర్చనీయాంశమైంది. అయితే మాజీ కార్పొరేటర్ ఆందోళనకు స్పందించిన బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులు రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించారు.

ప్రభుత్వ సహకారంతోనే ఎన్డీడీబీతో ఒప్పందం..పదేళ్ల నష్టాలపై కొనసాగుతున్న డీసీఓ విచారణ



సమావేశంలో చైర్మన్, ఎండీ, ఏఓ

హయత్ నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : పాడి రైతులు, ఉద్యోగుల సంక్షేమం కోసం నష్టాల ఊబిలోంచి బయట పడేందుకే ప్రభుత్వ సహకారంతో ఎన్డీడీబీతో ఒప్పందం కుదుర్చు కుంటున్నామని నార్ముల్ మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం హయత్ నగర్ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో ఆయన మాట్లాడుతూ... పదేళ్లుగా సంస్థ నష్టాలను చవి చూస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంస్థ నష్టాల్లోకి వచ్చిందన్నట్లుగా వస్తున్న వార్తలు సరికాదన్నారు. లింగయ్య అనే మాజీ సొసైటీ అధ్యక్షుడి పేరున ఆర్సీఎస్, ఏసీబీ, విజిలెన్స్ విభాగలకు వెళ్లిన పిర్యాదులపై స్పందించిన ప్రభుత్వం దశబ్ద కాలంగా సంస్థ నష్టాలకు కారణాలపై విచారణ కొనసాగిస్తోందన్నారు. ఈ క్రమంలో స్టేట్ కోఆపరేటివ్ విభాగం రంగారెడ్డి డీసీఓ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. విచారణలో భాగంగా మాజీ చైర్మన్లు, ఎండీలు, ప్రస్తుత పాలక వ్వర్గ మొత్తం 42 మందికి నోటీసులు జారీ చేసారన్నారు. విచారణ కొనసాగు తోందని అది పూర్త యితే పూర్తి వివరాలు బహిర్గతం అవుతాయన్నారు. వారంలో ఒప్పందం ప్రక్రియ పూర్తి ఎన్డీడీబీ తో ఒప్పందం కోసం ప్రభుత్వం ఎన్‌టీసీ ఇవ్వాల్సి ఉందని చైర్మన్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి ఎన్డీడీబీ చైర్మన్ తో చర్చించడం జరిగిందన్నారు. వెంటనే పాడి రైతులకు బిల్లులు, ఉద్యోగుల వేతనాలు, బ్యాంకు రుణం సైతం చెల్లిస్తామన్నారు. భువనగిరి పాలకేంద్రంలో అక్రమాలపై విచారణ జరిపామని ఇప్పటికే మేనేజరు, ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేసామన్నారు. అక్రమ సొమ్మును రికవరి చేస్తామని, క్రిమినల్ కేసులు పెడతామన్నారు. కార్యక్రమంలో ఎండీ కాటిపల్లి లింగారెడ్డి, ఏఓ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.

అంజనీపుత్రుడికి నాయకుల పూజలు

పూజలు నిర్వహిస్తున్న సామ సుందర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : హనుమాన్ జయంతి సందర్భంగా యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి ఐఎస్ సదన్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి కార్యక్రమాల్లో కులమతాలకు అతీతంగా అందరు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కాలనీ, బస్తీ వాసులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో....సైదాబాద్‌లో వానరసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కట్ట మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

శ్రీ కట్ట మైసమ్మ వార్షికోత్సవం సందర్భంగా హోమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. రామంతపూర్ ప్రధాన రహదారిపై ఉన్న శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా మొదటి రోజు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉదయం ఐదు గంటల నుంచే అభిషేకం, కళశ ఆరాధన, అమ్మవారి మూల మంత్ర హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడుతూ భక్తి వాతావరణాన్ని నెలకొంది. రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. డివిజన్ ప్రజలందరిపై అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆచార్య పులిమామిడి నవీన్ , దేవాలయ కమిటి అధ్యక్షులు అధ్యక్షులు కొమిరిశెట్టి రమేష్, సభ్యులు గాదె శ్రీనివాస్ మంగు రాణా ప్రతాప్, ప్రశాంత్, నిశాంత్ పాల్గొన్నారు.

నాచారం ఐలా చైర్మన్‌గా కె.వి. రామేశ్వర్ రెడ్డి

చైర్మన్‌గా గెలుపొందిన రామేశ్వర్ రెడ్డితో ఇండస్ట్రియల్ లోకల్ అథారిటి నాయకులు

నాచారం, ఎప్రిల్ 2 ప్రభాతవార్త : నాచారం ఐలా (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) పరిధిలో జరిగిన ఎన్నికల్లో కె.వి. రామేశ్వరరెడ్డి 105 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యం సాధిస్తూ చైర్మన్ పదవిని కైవసం చేసుకున్నారు.విజయం అనంతరం రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానన్నారు.ఈ సందర్భంగా ఆయనకు మద్దతు తెలిపిన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.అదేవిధంగా వైస్ చైర్మన్‌గా రమేష్ పటేల్,కార్యదర్శిగా ఎస్.వెంకటేశ్వర రావు, సంయుక్త కార్యదర్శిగా వై. జనార్ధన్ రావు, కోశాదికారిగా వందనపు శిరీష, సభ్యులుగా ఎల్.శ్రీకాంత్,కె.రామకృష్ణ,శ్రీహరి ప్ర సాద్, ఎం.అభిరామ్,జి. అశోక్‌రెడ్డి,కె.మల్లారెడ్డి, హరీష్ కుమార్ పటేల్ , రహత్ ఖాన్,ఖాజా రామకృష్ణకె. భాస్కర్ విజయం సాధించారు.

నాచారంలో ఘనంగా గుడ్ ఫ్రైడే..ఈస్టర్ వేడుక

వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

నాచారం, ఎప్రిల్ 2 ప్రభాతవార్త : నాచారంలోని దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్మన్ కె. నవనీతరావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ కుమా రమోహన్ రావు పాల్గొన్నారు.ప్రైమరీ విద్యార్థులు ఈస్టర్ పండుగను ఎంతో అభ్యుదయంగా నాట్యం చేసి అందరినీ అలరించారు. హైస్కూల్ విద్యార్థులు పాటలతో సందడి చేశారు. ప్రైమరీ విద్యార్థులు ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ అందరిని మైమరపింపజేశారు. విద్యార్థులు ఈ సందర్భంగా వారి ప్రసంగాలతో ఎంతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కోర్ అకడమిక్ హెడ్ ఇక్బాల్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ సరిత అక్కినేని, వైస్ ప్రిన్సిపాల్ రమ్య, టీప్రై మరీ కోఆర్డినేటర్ రిధిమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరి త అక్కినేని మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన మార్గమైన మానవత్వం, త్యాగం, ప్రేమ, సమానత్వం, శాంతి గుణాల ను ప్రతిఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని, ఈ విశ్వస నీయ ప్రేమత త్వంతో నింపాలని, మన దేశాన్ని ధర్మపరంగా రక్షించుకోవాలని, శాంతికాముకులంగా విశ్వశాంతి కోరుకోవాలని ఆకాంక్షించారు.

బడంగ్‌పేట్ సర్కిల్ డిసిగా సమ్మయ్య బాధ్యతలు స్వీకరణ



సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్-16 నూతన డిప్యూటీ కమీషనర్‌గా వి.సమ్మయ్య బా ధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిసిగా పని చేస్తున్న పి.సరస్వతి అవినీతి, అక్రమాలకు పాల్పడిన నేపథ్యంలో జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్‌వి కర్ణన్ ఆమెను సస్పెండ్ చేశా రు. అయితే అత్తాపూర్ సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్‌గా పని చేస్తున్న సమ్మయ్య ను అక్కడి నుండి బదిలీ చేసి బడంగ్‌పేట్‌కు పోస్టింగ్ ఇస్తూ జిహెచ్ఎంసి కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మధ్యాహ్నం బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయానికి వచ్చి నూతన డిప్యూటీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీక రిం చారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసారు.

పసుమాములలో ఘనంగా సీతారాముల కళ్యాణం

పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,

హయత్ నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : పెద్ద అంబర్ పేట డివిజన్ పసుమాముల లోని రామగిరి గుట్టపై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితుల మంత్రోశ్చరణతో స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. కళ్యాణోత్సవనికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.గురువారం తెల్లవారుజామున స్వామి వారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

బాలాపూర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం

అభయాంజనేయస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న సరూర్‌నగర్ మాజీ ఎంపిపి, బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్ సామల రంగారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న సామల మందిర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకుడైన సరూర్‌నగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్ సామల రంగారెడ్డి ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంబృందావన్‌కు చెందిన వేద పండితుడు వినయ్ శాస్త్రి అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన రంగారెడ్డిచే ఆంజనేయ స్వామి పంచలోహ ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అదే విధంగా మూల విరాట్టు అభయాంజనేయ స్వామికి ఆకు పూజ, అర్చన, అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

సలేశ్వరం లింగమయ్య స్వామి సేవలో పారిజాత

సలేశ్వరం జాతరకు కాలినడకన వెళ్తున్న మాజీ మేయర్ పారిజాత బృందం

సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లాలోని దట్టమైన అమ్రాబాద్ అడవుల్లో వెలసిన శ్రీ సలేశ్వరం లింగమయ్య స్వామి జాతరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తరలివెళ్ళారు. తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా పేరు గాంచిన సలేశ్వరం జాతరకు ఆమె పలువురితో కలిసి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె నల్లమల అడవుల్లో కాలినడకన వెళ్ళి లింగమయ్య స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పారిజాతతో పాటు దయాసాగర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పిల్లల మేలు కోసం ఆటిజంలో ముందస్తు గుర్తింపు అవసరం

ఆటిజం కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎల్.బి. నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా కొత్త పేటలోని మానస చిన్నా రుల ఆరోగ్య, వై కల్యాల అధ్య యన సంస్థ ఆధ్వర్యంలో ఆటిజంలో ముందస్తు గుర్తింపు జోక్యం, జీవిత మార్గాలను మార్చే దిశగా అనే అంశంపై సె మినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్య నిపు ణులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రత్యేక విద్యార్థులు, తల్లి దండ్రులు చికిత్స నిపుణులు పాల్గొని ఆటిజంపై అవగాహన ముందస్తు జోక్యం అవసరంపై చర్చించారు.మెదడు, వెన్నెముక శస్త్ర వైద్య నిపుణుడు డాక్టర్ టి.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆటిజం ఉన్న పిల్లల్లో ఇంద్రియ స్పందన విధానం భిన్నంగా ఉంటుందని తెలిపారు. శిశువుల్లో కంటి సంబంధం, స్పందన, పరస్పర చర్యలలో మార్పులను గమనించడం ద్వారా తల్లిదండ్రులు తొందరగా ఆటిజాన్ని గుర్తించవచ్చన్నారు. పిల్లల అభివృద్ధి వైద్య నిపుణురాలు డాక్టర్ ఏ.విష్ణుప్రియా మాట్లాడుతూ పిల్లలు నేర్చుకునే విధానానికి అనుగుణంగా బోధన మారాలని సూచించారు. పిల్లలు మనం బోధించే విధంగా నేర్చుకోలేకపోతే, వారు నేర్చుకునే విధంగా మనం బోధించాలన్నారు. 3 నుండి 7 సంవత్సరాల పిల్లల కోసం పాఠశాల సిద్ధత కార్యక్రమాలు ఎంతో ముఖ్యమన్నారు.విద్యా సలహాదారు ఆర్.బ్రజానంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పిల్లవాడికి సాధారణ పాఠశాలలో చదివే హక్కు ఉందని తెలిపారు. ఆటిజం ఉన్న పిల్లలను తరగతుల్లో చేర్చినప్పుడు ఇతర విద్యార్థులు వారిని అంగీకరించి, వారి అభ్యాసాన్ని మెరుగుపరచడంలో సహకరించాలన్నారు.

హనుమాన్ టెంపుల్‌లో మాజీ కార్పొరేటర్ లచ్చిరెడ్డి పూజలు

వనస్థలిపురం ఏప్రిల్.2. ప్రభాతవార్త : హనుమాన్ జయంతి సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జిఓ ఎస్ కాలనీ లోని శ్రీ హనుమాన్ ఆలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆ వీరాంజనేయ స్వామి దివ్య ఆశీస్సులు పొందారు.అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు సందీప్, బబన్ మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, నాయకులు శంకర్, చిన్న యాదవ్, దిలీప్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, రమేష్ మరియు ఉన్నారు.